## క్లుప్తంగా

### మే 1 నుంచి సమ్మర్ కోచింగ్ క్యాంపు

**మదనపల్లె సిటీ:** స్థానిక బీటీ కాలేజీ హాకీ మైదానం, సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మే 1 నుంచి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సిటీఎం జెడ్పీహెచ్ఎస్ పీడీ నరేష్‌బాబు తెలిపారు. హాకీ,ఫుట్‌బాల్ క్రీడల్లో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ జరుగుతుందన్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 వరకు జరుగుతుందన్నారు. విద్యార్థులకు వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నేడు కురబలకోటలో ఎన్నికల ప్రచారం

**కురబలకోట:** తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంగళవారం మండల కేంద్రం కురబలకోట కస్బాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని జెడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, మండల పార్టీ కన్వీనర్ కోళ్ల వాసుదేవరెడ్డి, గ్రామ సర్పంచ్ సుక్కా సుజాత, ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాల్సిందిగా కోరారు.

### మహిళా కాలేజీలో క్యాంపస్ ఎంపికలు

**మదనపల్లె సిటీ:** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో సోమవారం యంగ్ ఇండియా కడప క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికకు 148 మంది విద్యార్థులు హాజరుకాగా ఇందులో 25 మంది క్వీస్ విస్టన్ కంపెనీకి, 101 మంది యంగ్ ఇండియా కంపెనీకి ఎంపికయ్యారు. ఎంపికలు జవహర్ కన్సెల్టెన్సీ సెంటర్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ క్రిష్ణవేణి అభినందించారు. కార్యక్రమంలో జెకెసి సమన్వయకర్త కె.నమ్రత, అధ్యాపకులు మోహన్‌వల్లి, వనజ తదితరులు పాల్గొన్నారు.

### విసిగిస్తున్న 'టెలీ కాలర్స్'

**మదనపల్లె సిటీ:** ఎన్నికల వేళ టెలీ కాలర్స్ విసిగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎన్నికల ప్రచారం మాటేమో కాని సమయం సందర్భం లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఫోన్ కాల్స్ వస్తుంటడంతో ఉక్కిరి బిక్కిరవుతున్నామని మదనపల్లెకు చెందిన శేఖర్ మండిపడ్డాడు. ముఖ్యంగా టీడీపీ పేరిట అధికంగా కాల్స్ వస్తున్నాయని ఆరోపిస్తున్నారు.

### కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్



సాయికుమార్

**కురబలకోట:** అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్సీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. సాయికుమార్ కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ విజన్ టెక్నిక్స్ ఫర్ ఫేస్ రికగ్నేషన్ అంశంపై పరిశోధనకు డాక్టరేట్ లభించినట్లు తెలిపారు.

### కర్ణాటక మద్యం పట్టివేత

**బి.కొత్తకోట:** వాహనాలు తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారులకు సోమవారం కర్ణాటక మద్యం పట్టుబడింది. పోలీసుల కథనం మేరకు వివరాలు. మండలంలోని మల్లెల క్రాస్ వద్ద అధికారులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఓ కారు రావడంతో నిలిపారు. అందులో తనిఖీ చేయగా 180 ఎంఎల్ మద్యం ప్యాకెట్లు 46 ఉండగా స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల సమయంలో కారు డ్రైవర్ పరారైనట్టు ఈవోపీఆర్‌డీ అశ్విని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రూ.68,120 నగదు స్వాధీనం

**బి.కొత్తకోట:** కర్ణాటక నుంచి కారులో నగదు తీసుకొస్తుండగా వాటికి పత్రాలు లేవని అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి ఆంజనేయులు అనే వ్యక్తి కారులో బి.కొత్తకోట నుంచి మదనపల్లెకు వెళ్తుండగా మండలంలోని ఠాణామిట్ట చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించగా కారులో రూ.68,120 నగదును గుర్తించారు. దీనికి రశీదులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్టు సిఐ సూర్యనారాయణ తెలిపారు.

### భర్త టీడీపీ.. భార్య ఇండిపెండెంట్

– ఎన్నికల బరిలో దంపతుల పోటీ

**మదనపల్లె :** ఎన్నికల సమయంలో చిత్ర, విచిత్రాలు జరుగుతుంటాయి. ఒకే ఇంటిలో అన్నదమ్ములు రెండు వేర్వేరు పార్టీల తరపున పోటీచేయడం, ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించడం చేస్తూ ఉంటారు. అయితే మదనపల్లె అసెంబ్లీ ఎన్నికల బరిలో భర్త టీడీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తుంటే... భార్య గుల్నాజ్‌బేగం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఒకరిది సైకిల్ గుర్తు అయితే..మరొకరిది రూమ్‌కూలర్ గుర్తు. పోలింగ్‌రోజున బూత్‌లో ఏజెంట్ల కోసం, ఎన్నికల వ్యయాన్ని తగ్గించుకునే క్రమంలోనే భార్య గుల్నాజ్‌బేగంను టీడీపీ అభ్యర్థి షాజహాన్‌బాషా పోటీ నుంచి తప్పుకోకుండా, ఎన్నికల బరిలో నిలిపారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రధాన అభ్యర్థులైన టీడీపీ, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల పేర్లతో సేమ్ టు సేమ్ అన్నట్లుగా ఇండిపెండెంట్ అభ్యర్థులు షాజహాన్, నిసార్‌అహ్మద్‌లు ఎన్నికల బరిలో పోటీపడుతుండటం విశేషం.

---

మోతీనగర్ అర్బన్ హెల్త్ క్లినిక్ (ఇన్‌సెట్) అటవీశాఖ ఆధ్వర్యంలో నగరవనం







మదనపల్లె..

# అభివృద్ధితో విలసిల్లె

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో సర్వతోముఖాభివృద్ధి
- ఐదేళ్లలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- నాడు టీడీపీ హయాంలో వేలకోట్ల ప్రజాధనం లూటీ



మదనపల్లె మున్సిపాలిటీ



మదనపల్లె వారపుసంతలో వేసిన సీసీరోడ్డు



మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాధి పొందుతున్న మహిళలు



టిడ్కో గృహాలు

**మదనపల్లె :** టీడీపీ పాలనలో అవినీతికి చిరునామాగా నిలిచిన మదనపల్లె మున్సిపాలిటీ... వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధి బాట పట్టింది. ఐదేళ్లలో కోట్ల రూపాయలతో జరిగిన అభివృద్ధి పనులతో పట్టణ స్వరూపం పూర్తిగా మారిపోయింది. టీడీపీ పాలనలో నీటిదోపిడీ, పారిశుధ్య కార్మికుల పేరుతో దోపిడీ, ప్రతి పనికీ ఫిక్స్‌డ్ రేట్‌తో సాగిన పురపాలన, జగనన్న ప్రభుత్వంలో పారదర్శకతకు నిలువుటద్దంగా మారింది. 1.4.1961లో ఏర్పాటైన మదనపల్లె మున్సిపాలిటీ 63 ఏళ్ల చరిత్రలో, తొలిసారిగా మున్సిపల్ చైర్మన్ పదవిని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళకు కేటాయించింది. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో మదనపల్లె మున్సిపాలిటీ దశ, దిశ పూర్తిగా మారిపోయింది.

**వేదల ఇళ్లకు 1.5 సెంటు స్థలం**

రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు పథకంలో 1 సెంటు స్థలాన్ని కేటాయిస్తే... మదనపల్లె మున్సిపాలిటీలో ప్రత్యేకంగా ప్రజలకు సౌకర్యవంతంగా, ఎక్కువస్థలంలో అనువైన నిర్మాణం జరుపుకునేలా 1.5 సెంటుస్థలం మంజూరు చేయడం జరిగింది. సొంతింటి కల సాకారం చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న 7,112 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5,027.25 లక్షలు వ్యయంచేయడం జరిగింది. రూ.6,744 లక్షల వ్యయంతో 1,872 మంది లబ్ధిదారులకు బహిరంగ మార్కెట్లో 20లక్షల విలువచేసే టిడ్కో గృహాలను కేవలం ఒక రూపాయికే అందించడం జరిగింది.

**తాగునీటికి ఇబ్బంది పడకుండా..**

టీడీపీ ప్రభుత్వంలో రోజుకి 450 ట్యాంకర్లు, ఒక్కటి రూ.230 చొప్పున వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని నాయకులు దోపిడి చేస్తే... వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అక్రమ దోపిడీని అరికట్టడమే కాకుండా..పట్టణంలో రూ.1.80 కోట్లతో.. 30 బోర్లు వేయించి, పైప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. రూ.80 లక్షల వ్యయంతో 9 ఆర్వో ప్లాంట్ల ద్వారా ప్రజలకు ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారు. పట్టణ నీటిసమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చిప్పిలి, గుట్టకిందవారిపల్లెల్లో అసంపూర్తిగా ఉన్న సమ్మర్ స్టోరేజి ట్యాంక్‌ల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు రూ.17.67 కోట్లతో అమృత్ 2.0 కింద ప్రతిపాదనలు తయారుచేసి సాంకేతిక మంజూరుకు పంపించారు.

**మౌలికవసతుల కల్పనకు..**

టీడీపీ పాలనలో శివారు ప్రాంతాలను స్లమ్ ఏరియాల పేరుతో నిరాదరణకు గురిచేస్తే.. ఈ ప్రభుత్వంలో రోడ్లు, మురుగుకాలువలు, వీధిదీపాలు తదితర మౌలికవసతులను కల్పించారు. రూ.9కోట్లతో సింగిల్‌ప్యాకేజి కింద బీటీ, సీసీ రోడ్లు వేయడం జరిగింది. రూ.80లక్షల వ్యయంతో 12 కాలువల నిర్మాణం జరిగింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 171 పనులకు రూ.860లక్షలతో పనులు జరుగుతున్నాయి. కోమటివానిచెరువు పునరుద్ధరణకు రూ.3.58 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి టెండరుప్రక్రియ పూర్తిచేశారు.

**పారిశుధ్య పనులకు..**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, పారిశుధ్య నిర్వహణకు ఇంటింటి చెత్తసేకరణకు 62,400 బిన్స్ కొనుగోలు చేయడం జరిగింది. క్లాప్ కార్యక్రమంలో భాగంగా రూ.2.20కోట్లతో 15 వాహనాలు ఇంటింటి చెత్తసేకరణకు వినియోగించడం జరుగుతోంది. అలాగే చెత్త సేకరణకు రూ.36లక్షలతో నాలుగు ట్రాక్టర్స్ కొనుగోలు చేశారు.

**• అంతిమ సంస్కారాలకు..**



పట్టణంలోని హిందూ శ్మశానవాటికలో అంతిమసంస్కారాలు నిర్వహించుకునేందుకు రూ.1.36 కోట్లతో గ్యాస్ క్రిమిటోరియం (దహనవాటిక) ఏర్పాటుతో పాటు వసతులు కల్పించడం జరిగింది.

**ప్రజల వద్దకే ప్రభుత్వం..**

ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు పట్టణంలో కొత్తగా 44 సచివాలయాల ఏర్పాటుతో పాటుగా, ప్రజలకు సేవలందించేందుకు 485 మంది వలంటీర్లను, ఒక్కో సచివాలయానికి 10 మంది చొప్పున 440 మంది వార్డు సచివాలయ సిబ్బందిని నియమించారు.

**ఆహ్లాదం, ఆరోగ్యం కోసం..**

పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.2 కోట్లతో అటవీశాఖ ఆధ్వర్యంలో పట్టణ సరిహద్దులో నగరవనం ఏర్పాటు చేయడం జరిగింది. రూ.5.20 కోట్లతో మేదరవీధి, మోతీనగర్, ఇందిరానగర్, అమ్మచెరువుమిట్ట ప్రాంతాల్లో 4 వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించడం జరిగింది. పట్టణంలోని ఎస్‌వీఆర్ పార్కు, రామ్‌నగర్‌పార్కు, సొసైటీకాలనీ పార్కులను అభివృద్ధి చేసి, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటపరికరాలు, వాకర్స్‌కు వీలుగా వాకింగ్‌ట్రాక్‌లు ఏర్పాటు చేశారు.

**ఆప్కాస్‌తో తోడ్పాటు..**

మున్సిపాలిటీలో ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 280 మంది కార్మికులను ఆప్కాస్ కిందకు తీసుకువచ్చి, కాంట్రాక్టర్ల దోపిడీని అరికట్టడమే కాకుండా, జీవనప్రమాణాలు మెరుగుపరిచేందుకు వేతనాలను ప్రభుత్వం పెంచింది.

**మహిళా సంక్షేమానికి..**

మహిళల అభివృద్ధికి వైఎస్సార్ ఆసరా కింద 14,388 మందికిరూ.59.49 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ కింద 71,436 మందికి రూ.12.47 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 5,398 మందికి రూ.16.22 కోట్లు ప్రభుత్వం అందించింది. జగనన్నతోడు కింద 6,359 మందికి రూ.6.35 కోట్లు, బ్యాంకు లింకేజీ కింద 5,107 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ.489.5 కోట్లు, పీఎంఎఫ్ఎంఈ కింద రూ.80 లక్షలు, పేదలందరికీ ఇల్లు పథకంలో 7,112 మందికి రూ.32.04 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా జీవనోపాధి కోసం 2,429 మందికి రూ.18.21కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద జీవనోపాధి కోసం 3,689 మందికి రూ.27.66 కోట్లు అందాయి. పీఎం.స్వనిధి కింద 4,942 మందికి రూ.4.94 కోట్లు, ఎస్ఈపీ రుణాలు 291 మందికి రూ.2.91 కోట్లు ఖర్చుచేశారు.

---

## చేనేతలకు అండగా వైఎస్సార్ సీపీ



చేనేతల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి

**మదనపల్లె :** మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ఏటా నేతన్న నేస్తం అందిస్తూ, అర్హులైన నేతన్నలందరికీ ప్రభుత్వ పథకాలు అందించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌తో కలిసి పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలోని ఆర్ఆర్.కల్యాణమండపంలో తొగటవీరక్షత్రియసంఘం, చేనేతలతో, దేవళంవీధి ఆర్యవైశ్యఫంక్షన్‌హాల్‌లో ఆర్యవైశ్యులతో ఆత్మీయసమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్, వైస్‌చైర్మన్ జింకాచలపతి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ...రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులు నేతన్నలవని, వారి కష్టం విలువ తనకు బాగా తెలుసన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా ప్రతిపక్షనాయకుడి హోదాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సీటీఎంలో నిర్వహించిన చేనేతల ఆత్మీయసమావేశంలో నేతన్ననేస్తం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. గత టీడీపీ పాలనకు, జగనన్న పాలనకు ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. 2014లో 600 అబద్ధపుహామీలను ఇచ్చి, ఒక్కటీ నెరవేర్చకుండా ప్రజలకు చేదు అనుభవాలు మిగిల్చిన చంద్రబాబు మాదిరిగా కాకుండా, ప్రతిపేదవాడు గుండెల్లో పెట్టుకుని చూసుకునేలా జగనన్న ఐదేళ్ల పాలన సాగిందన్నారు. ఆర్యవైశ్యులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మూడు ఎమ్మెల్యే సీట్లను కేటాయించి, సముచిత గౌరవం ఇచ్చిందన్నారు. ఆర్యవైశ్యుల గౌరవాన్ని నిలిపేలా, ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునేలా సహాయసహకారాలు అందిస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగకపోగా, అవినీతి, భూఆక్రమణలు రాజ్యమేలాయన్నారు. రాజంపేట ఎంపీగా రెండుసార్లు తనకు అవకాశం ఇచ్చారని, మూడోసారి అవకాశం ఇస్తే, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల తాగు,సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ మాట్లాడుతూ..మదనపల్లె ఖ్యాతిని దేశం నలుమూలలా విస్తరింపజేస్తున్న చేనేతలకు తప్పక అండగా నిలుస్తామని, పేదలకు మేలుచేస్తున్న జగనన్నను ఆశీర్వదించి, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో తొగట వీరక్షత్రియసంఘం డైరెక్టర్ శీలంరమణమ్మ, శీలం రమేష్, కౌన్సిలర్లు ఎం.వి.రమణ, ఎస్వీ.రమణ, రామిశెట్టిశివయ్య, మునిశేఖర్, శివారెడ్డి, మేస్త్రీశ్రీనివాసులు, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండురామాంజులు, శ్రీచందు, వాసవీట్రస్ట్ అధ్యక్షులు మాకంఅశోక్‌కుమార్, దేవతాసతీష్, గార్లచంద్రమౌళి, పసుపు రవి, గిరిధర్, బింగిపాండు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

**మదనపల్లె :** నామినేషన్ల ఘట్టం సోమవారంతో ముగిసింది. ఎన్నికల బరిలో ఎవరు నిలిచారో తేలింది. 164–మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి దాఖలు చేసిన నామినేషన్లను అభ్యర్థులు ఎవరూ ఉపసంహరించుకోకపోవడంతో, నామినేషన్ల స్క్రూటినీలో అర్హులుగా నిలిచిన అభ్యర్థులందరూ పోటీలో ఉన్నట్లు ఎన్నికల పరిశీలకులు ఎస్.కవిత మన్నికెరి, ఆర్వో హరిప్రసాద్ ప్రకటించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో..నామినేషన్ల ఉపసంహరణ గడువు మధ్యాహ్నం 3 గంటల తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. అభ్యర్థుల క్రమసంఖ్య, జాబితాలు వారికి కేటాయించిన చిహ్నాలను నిర్ణయించి విడుదల చేశారు. మే 13న జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలలో కూడా ఇదే జాబితా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈవీఎంలో, క్రమసంఖ్యలోనూ ఇదే తరహాలో ఉంటుందని తెలిపారు. బరిలో నిలిచిన 15 మంది అభ్యర్థుల్లో 7 మంది ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన వివిధ రాజకీయపార్టీలకు చెందిన వారు కాగా, మిగిలిన 8 మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏవేని సమస్యలుంటే తమ దృష్టికి తేవాల్సిందిగా పరిశీలకురాలు కవిత కోరగా, జనసేన నాయకురాలు దారం అనిత మాట్లాడుతూ...తమ పార్టీ గుర్తు గాజుగ్లాసును ఇండిపెండెంట్ అభ్యర్థికి కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఎంసీసీ కోడ్ అమలులో ఉన్నందున తప్పనిసరిగా అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ప్రచారంలో టపాకాయలు పేలుస్తుండటం, రాత్రివేళలు ముగిసిన తర్వాత ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు ఇవి వ్యతిరేకమని, ఇవి కొనసాగితే... చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరుస్లిప్పులు బీఎల్వోల ద్వారానే ఇంటింటికీ పంపిణీ జరుగుతుందని, రాజకీయపార్టీల నాయకులు ఓటరుస్లిప్పులు పంపిణీ చేయరాదన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థుల వాహనాల్లో ప్రధాన రాజకీయపార్టీల ప్రచారసామగ్రి కలిగి ఉండరాదని, కేవలం వారికి చెందిన గుర్తులు, సామగ్రి మాత్రమే ఉండాలన్నారు. ఒకవేళ ఇతరులకు చెందిన సామగ్రిని గుర్తిస్తే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటుగా కేసు నమోదుచేయడం జరుగుతుందన్నారు.

**తంబళ్లపల్లె నియోజవర్గం**

**ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు**

**తంబళ్లపల్లె:** తంబళ్లపల్లె నియోజకవర్గానికి జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవికి పోటీలో 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఈఆర్వో రాఘవేంద్ర సోమవారం తెలిపారు. నామినేషన్ల పరిశీలనలో 12 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించగా ఉపసంహరణ చివరిరోజు ఎంఎస్ భానుచంద్రారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఉపసంహరించుకున్నాడు. ఎన్నికల బరిలో నిలిచిన వారికి గుర్తులు కేటాయించారు.

### తుది సమరానికి జాబితా సిద్ధం...

**మదనపల్లె నియోజకవర్గం**

| అభ్యర్థి పేరు | పార్టీ | ఎన్నికల గుర్తు |
|---|---|---|
| రాసింటి నరసింహులు | బహుజనసమాజ్‌పార్టీ | ఏనుగు |
| నిసార్‌అహ్మద్.ఎస్. | వైఎస్సార్ సీపీ | సీలింగ్‌ఫ్యాన్ |
| మల్లెలపవన్‌కుమార్‌రెడ్డి | భారతజాతీయకాంగ్రెస్ | హస్తం |
| యం.షాజహాన్‌బాషా(జహా) | తెలుగుదేశం | సైకిలు |
| ఎ.క్రిష్ణప్ప | పిరమిడ్‌పార్టీ ఆఫ్ ఇండియా | ఫ్లూట్ |
| యం.భాస్కర్ | జైభారత్ నేషనల్ పార్టీ | బ్యాటరిటార్చి |
| యస్.మణిశంకర్ | జాతీయచేతివృత్తుల ఐక్యవేదిక | గ్యాస్‌సిలిండర్ |
| వి.ఉమాదేవి | ఇండిపెండెంట్ | ద్రాక్ష |
| యం.గుల్నాజ్‌బేగం | ఇండిపెండెంట్ | రూమ్‌కూలర్ |
| ఎస్.జయసింహా | ఇండిపెండెంట్ | విజిల్ |
| ఎస్.నిసార్‌అహ్మద్ | ఇండిపెండెంట్ | వజ్రం |
| భుక్యా నరసింహనాయక్ | ఇండిపెండెంట్ | మనిషితెరచాపతో పడవ |
| రాయదుర్గం జనార్ధన | ఇండిపెండెంట్ | ల్యాప్‌ట్యాప్ |
| షాజహాన్ | ఇండిపెండెంట్ | గ్లాస్ టంబ్లర్ |
| షేక్ ఆజిద్‌బాషా | ఇండిపెండెంట్ | లోలకం |

**తంబళ్లపల్లె నియోజకవర్గం**

| అభ్యర్థి పేరు | పార్టీ | ఎన్నికల గుర్తు |
|---|---|---|
| సుజాత | బహుజన సమాజ్‌పార్టీ | ఏనుగు |
| చంద్రశేఖర్‌రెడ్డి | కాంగ్రెస్ | హస్తం |
| జయచంద్రారెడ్డి | టీడీపీ | సైకిల్ |
| పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి | వైఎస్సార్‌సీపీ | సీలింగ్ ఫ్యాన్ |
| పి.అంజలి | జయభారత్ నేషనల్‌పార్టీ | బ్యాటరీటార్చ్ |
| డి.జయచంద్రారెడ్డి | జాతీయ జనసేన | పెన్‌స్టాండ్ |
| గూండాల క్రిష్ణప్ప | ఇండిపెండెంట్ | క్యాప్సికమ్ |
| వై.ద్వారకనాథరెడ్డి | ఇండిపెండెంట్ | యాపిల్ |
| నరసింహులు | ఇండిపెండెంట్ | కత్తెర |
| వెంకటరెడ్డి | ఇండిపెండెంట్ | కరెంట్‌స్తంభం |
| యం.సురేష్ | ఇండిపెండెంట్ | చెప్పులు |

## రాష్ట్రాన్ని చీల్చి సమైక్య పార్టీనా



మాట్లాడుతున్న ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి

**బి.కొత్తకోట:** రాష్ట్రాన్ని ముక్కలు చేసిన కిరణ్ కుమార్ రెడ్డి సమైక్యాంధ్ర పేరుతో పార్టీని పెట్టడం తెలివైన వారు చేసే పనేనా అని ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. ములకలచెరువులో సోమవారం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ జనసేన, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు డబ్బుకు అమ్ముడుపోయాయని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో జగన్ను ఓడించేందుకే కిరణ్ పార్టీ పెట్టారని అన్నారు. ఇప్పుడు బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ మా సోదరుడిపైన విమర్శ చేస్తున్నారన్నారు. మా కుటుంబం పట్టించుకుని ఉంటే ఆ రోజే కిరణ్‌ను ఓడించే వాళ్ళమన్నారు. తంబళ్లపల్లెలో కిరణ్‌కు డిపాజిట్ రానివ్వకుండా కార్యకర్తలు పని చేయాలని కోరారు. తంబళ్లపల్లెకు చంద్రబాబు చేసింది ఏమీ లేదన్నారు. తంబళ్లపల్లెలో కొత్తగా ఓ వర్గం పేరిట రాజకీయాలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఆ వర్గానికి చెందిన వారే పలమనేరు ఎమ్మెల్యే, ఉమ్మడి చిత్తూరు జెడ్పీ చైర్మన్ ఉన్నారని గుర్తు చేశారు. ఎంపీపీలు దస్తగిరి, సాయిలీల, అనసూయమ్మ, గుర్రం పూర్ణచంద్రిక, మహమూద్, జెడ్పీటీసీలు మోహన్‌రెడ్డి, పీరమ్మ, శివన్న, రామచంద్ర, జ్యోతి, మండల కన్వీనర్లు మాధవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, గణపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు అమరనాధ్, గౌరీశంకర్‌రెడ్డి, భార్గవరెడ్డి, సర్పంచులు రహమత్‌బీ, నాగిరెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, అనిత, రియాసత్ అలీఖాన్ పాల్గొన్నారు.

### జిల్లా ఆసుపత్రి సిబ్బందిపై విచారణ

**మదనపల్లె :** జిల్లా ఆసుపత్రి అత్యవసర విభాగ వైద్యులు, సిబ్బందిపై ఇటీవల వచ్చిన పలు ఆరోపణలపై ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎంఎస్.రాజు స్పందించి విచారణకు ఆదేశించారు. డిప్యూటీ సూపరింటెండెంట్‌లు బాబు, శివరామకృష్ణలను విచారణాధికారులుగా నియమించారు. ఆస్పత్రి అత్యవసర విభాగ వైద్యులు అవసరం లేకపోయినా చాలా మంది రోగులను రెఫర్ చేస్తున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులతోనూ, అంబులెన్స్ డ్రైవర్లతోనూ మిలాకత్ అయి రోగులకు అనవసర ఇబ్బందులు, ఆర్థిక భారం కలిగేలా చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. దీంతో సోమవారం డిప్యూటీ సూపరింటెండెంట్లు బాబు, శివరామకృష్ణ జిల్లా ఆస్పత్రిలోని డైక్ భవనంలో అత్యవసర విభాగ వైద్యులు, సిబ్బందిని విచారించారు. గత నెల రోజులుగా సిబ్బంది డ్యూటీల వారీగా రెఫర్ అయిన కేసులు, అందుకు గల కారణాలను వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ఎం ఎన్ ఓ, ఎఫ్ ఎన్ ఓలను అడిగి తెలుసుకున్నారు. సరైన కారణం లేకుండా కేసులు రెఫర్ చేయవద్దని ఆదేశించారు.

## అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్**

**రామసముద్రం:** ప్రజల కష్టాలు తెలిసినవాడిని.. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటాను.. ఆశీర్వదించండి అంటు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మూగవాడి, కుదురుచీమనపల్లి పంచాయతీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదు సంవత్సరాలలో జగనన్న పథకాలతో ప్రతి ఇల్లు సంతోషంగా ఉందన్నారు. బిజెపితో జత కట్టిన టీడీపీకి ఓటు వేయద్దని , జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఎంపీ అభ్యర్థి మిధున్‌రెడ్డికి , ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పిటిసి రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సిబికె సచివాలయం కన్వీనర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ నంద, జేసిఎస్ కన్వీనర్ ప్రకాష్, నాయకులు గుడ్లపల్లి గోపినాథ్‌రెడ్డి, చిప్పిలి జగన్నాథరెడ్డి, యువనాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాధారెడ్డి, తిమ్మారెడ్డి, కిషోర్, దర్శన్, కుట్టి, మధుసూదన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి సుజ్ఞానమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మూగవాడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్